విశాలాంధ్ర

కథానిక

విధిజీవితం

జి. యస్. ప్రసాదరావు

సుమారు ఒక నెలనుంచి రాండల్ ఉద్యోగంకోసం ప్రతి కొట్టు, ప్రతివీధి గాలిస్తున్నాడు. అతడు ఉద్యోగము నిమిత్తమే "విల్లీ-ఏవరికి" వదలవలసి వచ్చింది; అది తన జన్మస్థలమయినా! అతని వయస్సు 27 సం॥ వుంటాయి. వడ్రంగి వృత్తిలో నిపుణత సంపాదించాడు. రెండు నెలల నుంచి సంసార బాధ్యత అంతా మీద పడింది సంసారం గడవటం దుర్భరమయింది అదృష్టము యితనిని చూచి వెక్కిరించడి చేది. యిద్దరు చెల్లెళ్లు, బొగ్గుకొట్టే పనికి వెళ్లేవారు. కాని సంపాదించేది కొద్ది మాత్రమే రాండల్‌కు పనిలేక వాళ్ళు ఇచ్చే డబ్బుతో తిని కూర్చోడం తప్ప యింకేమీ చేయలేకపోయేవాడు. ఈ నికృష్ట జీవితం కష్టమనిపించింది. ఒకనాడు ఆ వూరి మేయరును చూచాడు కాని లాభం శూన్యం. పట్టణము వెడితే ఏదైనా ఉద్యోగము దొరక వచ్చని ఆశాభావాలు అతనిలో మెదలాయి. సర్టిఫికేట్లతో, ఒక్క జత చెప్పులతో, బట్టలతో బయలుదేరాడు రాండల్. ఎండవక, వానవక ఎక్కడా ఆగకుండా పట్టణానికి, ఆ కంకరరాళ్ళ రోడ్డుమీద ప్రయాణం సాగించి చిట్టచివరకు పట్టణము చేరుకున్నాడు.

మొదట్లో తన వృత్తిలోనే పనిదొరకాలని పట్టుదలగా తిరిగాడు. కాని ప్రతిపాపులోనూ, పనిలేక మేమేఉన్న వాళ్ళను లొలగిస్తుంటే కొత్తవాళ్ళ అవసరమేమిటి? అనే సమాధానం వినిపించడంవల్ల ఏ పనైనా చేయాలనే తీర్మానానికి అతడు వచ్చాడు. రాళ్లు మోసే జూలీపని- రాళ్లుపగలగొట్టడం, బస్తాలు మోయడం — యిన్ని పనులుచేసినా కష్టానికితగ్గ ఫలితంమాత్రం గిట్టేదికాదు. ఆ పని అయినా రోజూ దొరికేదికాదు.

ఒక వారంరోజులనుంచీ అతనికి ఏమీ పనిదొరకలేదు. చేతిలో చిల్లిగవ్వ యినాలేదు. ఒక చిన్న గొట్టెముక్క మాత్రం మిగిలింది—అదయినా ఎవరో ధర్మాత్ములు ప్రసాదించింది. అది ఏమి ఆకలి తీరుస్తుంది? సాయం సంధ్యా కాంతులు ప్రవేశించాయి. అతని కాళ్లు నడవడానికి విముఖత్వం చూపిస్తున్నాయి. ఖాళీ కడుపుతో, నిరాశా హృదయంతో అతను రోడ్డుప్రక్కనే వున్న ఆకుపచ్చని పొలాల గట్ల వెంబడి నడుస్తున్నాడు. ఆకాశంలో మేఘాలు ఒకదాని నొకటితరుముకొంటున్నాయి. ప్రకృతిని పరిశీలిస్తే వర్షం వస్తుందని చాలా తేలికగా చెప్పవచ్చు. పట్టణ వీధులన్నీ నిర్మానుష్య మయ్యాయి -

రాండెల్ కడుపులో ఆకలి తీవ్ర రూపం దాల్చింది. కాళ్ళు తేలిపోతున్నాయి. తల బరువెక్కింది. కళ్ళు చింతనిష్టంగా మెరుస్తున్నాయి. అతని బుర్రలో ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి. తనకి పని ఎందుకు దొరకటంలేదు? అసలు-వీళ్ళందరూ పని ఎందుకుయివ్వరు? యింటిదగ్గరేవుండిపోతే బాగుండి పోయేది అని అనుకొన్నాడు. అతడు రోడ్డుపట్టి, నడుస్తున్నాడు. అతని కాళ్ళక్రిందవున్న కంకరాళ్లు బాధ కల్గిస్తున్నాయి. తనలో "బుద్ధి లేదే వీటికి? - ఛీ ఎందుకలా గుచ్చుకొంటాయి? వెధవలు - పందులు - మనిషిని ఆకలితో చావనిస్తున్నారు - రెండు పెళ్ళిలు - రెండు పెళ్ళిలు - ఎక్కడున్నాయి. వర్షం కూడా వస్తోంది కొంప మునిగిపోయినట్టు-" అని సణుగుకొన్నాడు.

ప్రపంచం అంతా అన్యాయంగా కన్పిస్తోంది. అతనికి విధికికూడా న్యాయమున్నట్లు తోచదు. అతనికి మూరంగా ఒక యింటిలోనుంచి వస్తున్న పొగ కన్పించింది. ఆ పొగలోని కాల్పర్యం అతనికి తెలుసు. ఆ ఇంటిలో నివసిస్తున్న మనుష్యుల నందరినీ చంపి ఆ పదార్థాలను తినాలనిపించింది అతడు లోలోపల నాకు జీవించడానికి హక్కు వుంది - కాని వాళ్ళున్ను ఆకలితో చంపడానికి ప్రయత్నిస్తున్నారు - పని చేయించుకొని తిండి పెట్టలేరూ - వెధవలు - పందులు-" అనుకొన్నాడు. అతనిలో నీరసం ఎక్కువయింది. అలసిపోయిన మెదడులో "నేను బ్రతకడానికి అధికారం వున్నది — అందరూ పీల్చేగాలినే నేను పీలుస్తున్నాను- నాకు రొట్టె నివ్వకుండా చంపే హక్కు ఎవరికీ లేదు" అనే ఆలోచన మాత్రం మెదలుతోంది.

మంచులో కలసి వాన కురుస్తోంది అప్పటికే అతని దుస్తులు తడిసిపోయాయి. శరీరం చలితో వణకుతోంది. చుట్టూ చూశాడు. అంతా అంధకారం; పొలాల్లోకి అతని దృష్టిని సారించాడు. పచ్చని పొలాల్లో ఏదో తెల్లగా కన్పిస్తోంది. రోడ్డువదలి ఆ వస్తువుపైపుకు నడక సాగించాడు. వస్తువుస్థానం చేరే టప్పటికి అది ఒక ఆవు అని గుర్తించాడు. తనలో "నా దగ్గర ఏ కూజా అయినా వుంటే పాలు పిండుకొనే వాడిని గదా!" అనుకొన్నాడు. "లే! కదలవే" అంటూ దానిని తన్నాడు. నెమ్మదిగా ఆవు లేచింది. అతడు పొదుగుకు తన నోరు చేర్చి వున్న పాలన్నీ త్రాగాడు. కాని ఆవు మాత్రం పాపమేమో కదలలేదు. మంచు కురియడం ఎక్కువయింది. అతనికి తల దాచుకొనేందుకు ఎక్కడా ప్రదేశం కన్పించలేదు. తిరిగి ఆవు చతికిలపడింది. ప్రేమతో, కృతజ్ఞతతో దాని మెడ నిమురుతూ "నన్నుకూడా పడుకోనియ్యి" అంటూ, దాని పొట్టమీద తలపెట్టుకొని, ముడుచుకొని పడుకొన్నాడు. అలసి వున్నాడే మో చప్పున నిద్ర పట్టింది.

కాకుల సందడిలో అతనికి మెలుకువ వచ్చింది. ఆకాశం నిర్మలంగావుంది. మంచుకురవడంలేదు. ఆవు వంక చూశాడు. మోరజాచుకొని పడుకొని వుంది. తలను మెడను ముద్దు పెట్టుకుంటూ "నీవు చాలా మంచిదానివి. నీ కున్న దయ, ప్రేమ ఆ రెండుకాళ్ళ జంతువులకువుంటే—యింకేం కావాలి; నేను ఎప్పుడూ నీకు కృతజ్ఞుడిని మళ్ళీ కనుపించే వరకు సెలవు" అంటూ లేచి రోడ్డుఎక్కాడు. మళ్ళా ప్రయాణానికి రెండు గంటలు ఏకధాటిగా ప్రయాణం సాగించాడు కాళ్లు పీకుతున్నాయి. ఒక చెట్టు క్రింద చతికిల బడ్డాడు. అప్పటికి బాగా తెల్లవారి పోయింది. ఆదివారపు చర్చి గంటల నాదాలు వినిపిస్తున్నాయి. ప్రార్థనలకు రకరకాల దుస్తులతో చాలామంది చర్చికి వెళుతున్నారు. వీరందర్నీ వింతగా చూస్తూ కూర్చున్నాడు రాండల్. అతని దృష్టికి ఒక కర్షకుడు కన్పించాడు. గబగబా లేచి టోపీ తీసి "ఆకలితో అలమటిస్తున్న నాకు ఏదైనా పని యిప్పించగలవా?" అని అడిగాడు. కాని కర్షకుడు యీ దేశదిమ్మరివైపు కోపంగా చూస్తూ "రోడ్లు మీద కుక్కల్లాగ తిరిగే ప్రతివాడికీ యిచ్చేందుకు నా దగ్గర పనులేమీ కాచుకొని కూర్చోలేదు"తిరిగి రాండెల్ నిరాశతో కూలబడ్డాడు. ఆ త్రోవను పోయే ప్రతివారినంక దీనంగా చూస్తూ చాలా కాలం గడిపాడు. యింతలో ఆతని దృష్టి ఒక వ్యక్తిని ఆకర్షించింది. బొద్దుగా, బొజ్జతో, మెళ్లో బంగారంగొలుసు, చేతిరత్నాల ఉంగరాలపై సూర్యరశ్మి పడి అతడు ధనవంతుడని చాటుతోంది. అతనివల్లతనకి ఉద్యోగంతప్పకలభిస్తుందని ఆశ కల్గింది. అతను దగ్గరకు వెళ్ళి "నేను పనికోసం రెండు నెలలనుంచి కష్టపడుతున్నాను. దమ్మిడి సంపాదన లేక ఆకలితో అలమటిస్తు....." కాని ఆ వ్యక్తి ఆశ్చర్యంగా చూస్తూ "నీవు గ్రామము మెట్టమొదట అంటించిన నోటీసు చూడలేదూ? ఈ గ్రామ సరిహద్దులలో మట్టి ఎత్తుకోవడం నిషేధింపబడింది. నేను ఈ గ్రామ మేయరును, మేజస్ట్రేటును. నీవు త్వరగా ఈ గ్రామము వదలి వెళ్ళకపోతే అరెస్టు గావింపబడతావు" రాండెల్‌కు వళ్లు మండింది. కోపంతో "నన్ను యిప్పుడే అరెస్టు చెయ్యవచ్చు కాని నేను 'ఆకలి చావు' చావలేను." అని తిరిగి తన స్థలంలోవచ్చి కూర్చున్నాడు. ఒక అరగంటలో ఇద్దరు పోలీసులు రావడం అతను చూశాడు. సూర్యకాంతి వారి బూట్లాలమీద, టోపీమీద పడి ధగధగ మెరుస్తోంది. అతనికి తెలుసు వాళ్ళు ఎందుకు వస్తున్నది. కాని చలించలేదు. వారిద్దరూ అతని దగ్గరకొచ్చి కోపంతో భయపెట్టే చూపు ఒకటి విసిరారు. కాని రాండెల్‌లో చలనం కలుగలేదు. వారిలో ఒకడు యితని దగ్గర కొచ్చి "యిక్కడ ఏం చేస్తున్నావని" గర్జించాడు.

"నేను నిశ్శాంతితీసుకొంటున్నాను" అని ప్రశాంత సమాధానం.

"ఎక్కడ నుంచి వస్తున్నావు?"

"నేను తిరిగిన ప్రదేశాలన్నీ చెప్పాలంటే కనీసము ఒక గంటయినా పడుతుంది.

"ఎక్కడకి వెడుతున్నావు"

"విల్లీ-ఏవరికి"

"ఎక్కడ వుంది"

"లా-మాంచేగా"

"నిజమేనా?"

"నిజమే!

"ఆ వూరు ఎందుకు వదిలావు?"

"పనికోసం—తిండికోసం"

రెండోవ్యక్తి "నాకన్నీ తెలుసు—ప్రతి మట్టి వెధవా ఇలాగేకూస్తాడు" అంటూ "నీ దగ్గరేమయినా కాగితాలు ఉన్నాయా?"

"ఉన్నాయి"

"యిటుచే! నన్ను చూడనియ్యి"

రాండెల్ దుమ్ము కొట్టుకుపోయి, శిథిలావస్థలో వున్న తన సర్టిఫికేట్లను అతని కందించాడు. అవన్నీ ఆ పోలీసులు చదివి విసుగుతో, తప్పించుకొన్నదనే భావయుక్తంగా ఒకచూపు చూసి కాగితాలన్నీ తిరిగి యిచ్చేశారు. కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి. తిరిగి "నీదగ్గర డబ్బు ఏమైనావుందా?" అని ప్రశ్నించాడు వారిలో ఒకడు.

"లేదు"

"ఏమీ లేదా"

"లేదు"

"పెన్నీకూడా"

"లేదు"

"అయితే నీజీవనోపాధి"

"ప్రజలు యిచ్చేదానిమీద"

"ఓహో! అంటే ప్రభువులు మట్టి ఎత్తుతున్నారన్నమాట"

రాండెల్ విసుగుతో "అవును. అవసరమయినపుడు"

పోలీసులిద్దరూ క్షణకాలం ఒకరి ముఖము ఒకరు చూసుకొని

నిన్ను మట్టి ఎత్తుతున్నందుకు దేశదిమ్మరిగా తీసుకుపోతున్నాం" రుకు ఖైదీ చేస్తున్నాము. మాతో బయలుదేరు తాజాకారా! అని ఆజ్ఞాపించారు. రాండెల్ లేచి నిలబడుతూ "మీయిష్టం

రచన ఇక్కడనే ప్రారంభింపబడింది. జానపద సాహిత్యంలోని ఉత్తమ కథానాయకులతో, మాకు గోర్కీ రచనల కలవ పరిచయ మేర్పడింది.

సమాజపు అట్టడుగునుంచి ఒక రచయిత ఉద్భవించాడు. ఒక యువకుడు ప్రపంచ రచయితగా మన్నలను పొందాడు. మా నగరంలో ఆ రచయిత జీవిత కథంతా అందరికీ తెలుసును. అతన జీవితపద్ధతులన్నీ ప్రజలకు అవగాహనే! నగరంలోని మనుష్యులతో కలసి మెలసి భుజాలమీద చేతులు వేసుకుని, కులాసాగా నవ్వుతూ, పీపు తట్టుతూ, పట్టణవీధులలోంచి నడిచి వెళ్లే ఈ రచయిత ఎవరు! గుస్తులలో, నడకలలో ఒక సాధారణ కార్మికుని పోలిన ఈ అసాధారణ రచయిత ఎవరు! ఎత్తైనబూట్లు మోకాలు దాటుతో వున్న బ్లౌస్, అతనెవరో, ఏ సమాజంలో జనించాడో ప్రపంచానికి చెప్పేని.

"ప్రతి దినం ఇనోదయం" అనే ఆయన గీతిక రష్యా పాలుగుచెరగుల ప్రతివారినోటా వినపడేది. ఆయన రచించిన "డేగపాట" రష్యాలో అందరకూ కంఠతా. "బిలోవర్ జస్టస్" అనే నాటకంలోని పాత్రలు, ప్రతీయింటా పరిచయిస్తు లెవరో మసలుతున్నట్లుండేది. గోర్కీ ఒకసారి అనిన "మానవుడు అనేపదం ఎంత ఆత్మాశ్రయంతో, ఎంత మనోగర్వంతో వినిపిస్తున్నది!" అనిన మాట ప్రతివారి చెవులలోను గింగురుమంటూవుండేది.

రష్యన్ సంస్కృతికి గోర్కీ ఒక ప్రధాన ప్రతినిధి. ఆయన జీవితమే, ఎంతో ప్రాధాన్యతగలది. లూమోనోసోవ్ పరిస్థితులలో పుట్టాడో, ఏ అవరోధాల మధ్య చిక్కుకున్నాడో,

పి. పావ్‌లెంకో

అదేవిధంగా గోర్కీ జీవిత పరిస్థితులను ప్రతిఫలింపచేశాడు. ప్రజలకొక వీరుడుగా తన జీవితాన్ని కడిపాడు. ప్రతీవ్యక్తి తన శక్తినీ, మానవత్వాన్నీ అద్దంలో ప్రతిబింబం చూసు కున్నట్లు గోర్కీలో మానుకున్నాడు; చూసుకుని మురిసిపోయాడు. సమాజపు చిట్టచివరి కొసను, పాతాళంలో అట్టడుగున కూరుకుని పోయిన మానవులు గోర్కీని చూసి ఆరోజులలో ఇలా భావించేవారు: "అతి సర్వసాధారణ మనవంటి మనిషి, ఎంతటి ఉత్తమ మానవుడయాడు!" ఈ ప్రశంసకు హేతువు, గోర్కీ జీవితం మానవుల ఉన్నతత్తకు ప్రతిబింబం; కార్మికవర్గాన్ని దీప్తివంతం చేసే ఆయన కావ్యసృష్టి!

గోర్కీ సాహిత్య సృష్టి

గోర్కీకి సోషలిజమంటే ఏమిటో తెలియదు. ఏ కాకికా ప్రజలకు దూరంగా జీవించినది ఎన్నడూలేదు. ప్రజాసేవలో తన జీవితాంతం వరకు, నిమగ్నుడయ్యాడు.

గోర్కీ రచించిన "అమ్మ" నవల వివిధ భాషలలోనికి అనువదింపబడిన తరువాత, మానవజాతికి ప్రప్రథమ కార్మికవర్గ రచయితను, రష్యా సమర్పించ కలిగినదని ప్రపంచానికి తెలియకొచ్చింది.

"అమ్మ" వలా రచనకు, బాకు. టిల్లిస్‌లో జీవిస్తున్న వైటోర్ నూనిన్ అనే ఆవిడ జీవితమే ఆధారమని అంటూంటాడేవారు. తర్వాత కొద్ది కాలానికి నాకింకొక సంగతి తెలియవచ్చింది. బాక్ సరికొద్దులలో వున్న టైలోస్‌లో ఒక కార్మిక కుటుంబముండేది. ఆ కుటుంబముతో గోర్కీకి అతి సన్నిహిత పరిచయముండేది. తత్సంబంధమే గోర్కీ "అమ్మ" అనే నవలా సృష్టి 'అమ్మ' నవలలోని పాత్రలు, విప్లవాత్మక ఇతివృత్తం, తమ తమ ప్రాంతాలలోనివేనని ప్రతివారూ చెప్పుకునేవారు. ఇరవయ్యో శతాబ్దపు కార్మిక కుటుంబాల విప్లవాత్మ ఈ నవలలోద్యోతకమవుతుంది. ఇంతకు ముందెన్నడూ ఏ రచయితా, గోర్కీవలె ఇంతటి పేరు ప్రఖ్యాతుల అర్జించలేదు.

గోర్కీ ప్రభావం నేటి యువ రచయితలలోనే కాదు; ఆయన సమకాలిక యువ రచయితలకు ఆయన నెంతో సహాయపడ్డాడు. ఇవాన్ బోబ్నిన్, మైకేల్ ప్రిష్విన్, ప్రెసోవ్, వీరందరూ సాహిత్యంలోను, విజ్ఞానశాస్త్రంలోను అడుగు పెట్టడానికి కారణం గోర్కీ ప్రభావం; గోర్కీ గురుత్వం.

ఆ రోజుల్లో విఖ్యాత కవి కుప్రిన్ 'డ్యూయుల్' అనే గదన కుపక్రమించాడు. కుప్రిన్‌కు తాను రచించిన కథాంతం తనకే రుచించలేదు. ఈ రచన ఎలా సమాప్తం చేస్తే బాగుంటుందో సలహా కోసం, సంప్రతింపుల కోసం, ఆండ్రీయేవ్, యల్ పాట్వెస్కీ, మరెవరినో కొందరు, వారి పేర్లు నాకు జ్ఞాపకం లేవు, కుప్రిన్ ఆహ్వానించాడు. ఆహ్వానింపబడిన వారిలో గోర్కీ కూడా వున్నాడు. ఈ రచయిత లందరూ గ్రంథాంతం ఇలా ఇలావుంటే బాగుంటుందని, తామా ప్రకారాన్ని రచించారు. కుప్రిన్ గోర్కీ రచించిన భాగాన్నే మెచ్చుకొని స్వీకరించాడు. కుప్రిన్ దానితోనే గ్రంథం ముగిస్తూ ముద్రించాడు.

రచయితల బాంధవ్యం

1935 లో నేను గోర్కీని కలుసుకున్నాను. "జ్ఞనీయ్ పత్రికలో గ్రిటేజెల్సు పద్యాలు ముద్రిస్తున్నాము. ఆయన రచనలను ఫ్రెన్చార్ వారు కత్తిరించి, పత్రికకు పంపారు, కత్తిరింపబడిన భాగాలను నేను పూర్తిచేశాను. ఇదే విధంగా అనేక పద్యాలను పూర్తి చేయవలసి వచ్చేది. గోర్కీతో రచయితల మధ్య ఎటువంటి బాంధవ్యం వుండాలని ప్రసంగ వశాత్తు ప్రశ్నించి, కొంతసేపు ముచ్చటించాను. గోర్కీ అన్నాడు కదా: "రచయితలు ఒకరి ఇళ్లకు మరొకరు వెళ్ళడం, ఒకరినొకరు ప్రేమించుకోవడమే కాదు; ఒకరి రచనల నొకరు చూసుకుని, రచనా విధానంలో కావ్య సృష్టిలో ఒకరి కొకరు సహాయం చేసుకోవాలి. కథా ప్రణాళికలను చర్చించుకోవాలి; అప్పుడు రచయితల మధ్య ఎంతటి ప్రేమయు, పవిత్రి, ఉదాత్తత ఏర్పడుతుందని!"

గోర్కీ సాహిత్యదృష్టిని మనం పరిశీలించినట్లయితే ఆయన జీవితం బహుచిత్రమైనది. ఎంతో ఆసక్తితో, జీవితంతో తాదాత్మ్యంచెందుతూ ఆవేదనా పూరిత, సంఘర్షణామయ వాతావరణం మధ్య ఆయన సాహిత్య సృష్టి జరిగింది. ఆయనకి ఆవేదన, చైతన్యయుత వాతావరణం, సంఘర్షణఅవసరమయేవి జ్వలించే జ్వాలమధ్య కెలుగులలో ఆయన జీవించేవాడు; ఇతరుల కాపెలుతురు కలిగించేవాడు: తనే కాపు ఉత్సాహి అయ్యేది; ఇతరులలో మనోబలం, ఆత్మాతిశయం, చైతన్యం కలిగించేవాడు. "జీవించడమంటే అర్థం మన చుట్టుప్రక్కలవారి జీవితాన్ని చైతన్యవంతంచేయడం; మనం ఎప్పుడూ రవశక్తిని దాచుకోరాదు. ఒకరు పెరిగేందుకు మనం దోహదం చేయాలి." అనేవాడు గోర్కీ. ఆయన ఆత్మీయత నొప్పరి; హృదయంలో ఇంతటి ఆత్మీయానుభూతులను సోదర ప్రేమను నింపుకొన్న ఆయన అంతర్గత జీవితం బాహ్యప్రపంచంలోని వస్తువులవైక్యతా జనితం! కూతవత్వానికోసం, సత్యప్రపంచంకోసం ఆయన నడిపిన సంఘర్షణ ఎనలేనిది!

గోర్కీతో నా పరిచయం

నేను 1932 లో గోర్కీని సందర్శించాను. ఇంతవరకూ గోర్కీ అంటే ఇలా యిలా వుంటాడని ఊహించుకుంటూ వచ్చాను. నేను కొత్తవాణ్ణి ఆయనకు ఆ పరిచయస్థుణ్ణి. నన్ను చూసి ఆయన ఏమంటాడో, యెలా మాట్లాడుతాడో అనే భీతి పుట్టింది. నన్ను చూసి చూడగానే ఎంతో నన్ను తెలుసుకోదగిన వ్యక్తిగా ఆప్యాయతతో ఆహ్వానించాడు. గోర్కీకి నూతన వ్యక్తుల పరిచయముంటే ఎంతటి యిష్టమో నాకప్పుడుగాని బోధపడింది కాదు. కొత్త అపరిచిత వ్యక్తులంటే ఆయనకు తానిదివరకు చదవని గ్రంథాలు. వారిలో తాను తెలుసుకోదగింది ఏమున్నదో అని గోర్కీ నూతన మానవుల కన్నులను వెతికేవాడు. హృదయాల లోతులను పందర్శించేవాడు. ఆయనతో ఏదో సంభాషించాలని వెళ్ళానా, తీరా వెళ్ళాక, ఆయన చూపిన ఆప్యాయతలో నన్ను పెదికే ఆయన చూపులలో అన్నీ విస్మరించాను.

గోర్కీ యింటికి ప్రతినిత్యమూ ఎవరో ఒక రచయిత వస్తూనేవుండేవారు; చర్చిస్తూనే వుండేవారు; తమ రచనలను చదివి వినిపిస్తూనే వుండేవారు. అలెక్జీటాల్ స్టాయ్, టిఖనోవ్, ఫెడయేవ్, ఎర్మిలోవ్, నికులిన్ మొదలైన రచయితలు లెనిన్‌గ్రాడ్, మాస్కోనగరాలనుండి వెళ్లి ఆయనను సందర్శిస్తూ వుండేవారు. వీరి రచనా వ్యాసంగం గురించి గోర్కీ ప్రశ్నిస్తూ వుండేవాడు. నన్ను ఆయన "ఇప్పుడేమైనా రాస్తున్నావా?" అని అడిగాడు పారిస్ కమ్యూన్ గురించి ఒక ఇతివృత్తాన్ని తీసుకుని బారికేడ్స్ అనే నవలరచిస్తున్నానని, ముగింపుకు వచ్చిందని చెప్పాను. "అయితే ఈ పుస్తకాలు చదివారా?" అని వెంటనే కొన్ని పుస్తకాల పేర్లు చెప్పాడు.

అవన్నీ యించుమించు చదివిన గ్రంథాలేనని చెప్పాను. ఒక ప్రెంచి వ్యక్తితో పరిచయం చేసుకున్నానని అన్నాను. వెంటనే గోర్కీ ఎంతో ఉత్సాహంతో", అతనెలావుంటాడు? ఎక్కడ కాపురముంటున్నాడు! ఇప్పుడేం చేస్తున్నాడు?" అనే ప్రశ్నలనుఒకేసారి అడిగాడు.

అమూల్య సలహాలు

అతి పేలవమైన సంవిధానంతో,

(మిగతా 6 వ పేజీలో)

సామ్యవాద వాస్తవిక రచన పితామహుడు

మహాకవి, యుగపురుషుడు గోర్కీ కావ్యప్రశంస

గోర్కీ ప్రవేశంతో, రష్యన్ సాహిత్యంలో ఒక అపూర్వ శకం ప్రారంభింపబడింది. నాటి సామాజిక పరిస్థితులను తన రచనలలో ప్రతిబింబించడమే కాక, ఉజ్వల భవిష్యత్తును దర్శించిన దృష్టి గోర్కీ- నూతన మానవుల ఆశయాలను, ఆవేదనలను, చైతన్యాన్నీ గొంతెత్తి గానంచేసి. సామ్యవాద వ్యవస్థా నిర్మాణానికి దోహదంచేస్తూ, సారస్వతంలో విప్లవాన్ని సాధించిన ప్రతిభాశాలి. జూన్ 18 వ తేదీన జరిగిన ఆయన 85 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రఖ్యాత సోవియట్ రచయిత వ్రాసిన వ్యాసానికిది సంక్షిప్త అనువాదం.

ఇప్పుడు కాస్త వయస్సు వచ్చిన వాళ్ళంతా, మా చిన్నతనంలో మేం ఎవరని వీరులుగా తలుచుకుంటూ వుండేవాళ్ళమో, ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే, ఒకవిషయం స్ఫురిస్తున్నది. గోర్కీ! గోర్కీ మా స్మృతి పథంలో నిత్యమూ ప్రతిబింబిస్తూ వుండేవాడు. మేం యింకా అప్పటికి ఆయన కావ్యావళిని చదివిఎరగం: కాని ఆయన మేము మాహృదయాలలో గుసగుసలతో వినిపించేది.

సాధారణ మానవుడు

మా చిన్నతనం ఎంత మధురం! టిఫ్లిస్ పరిసరాలలో పసితనమంతా గడిచిపోయింది. టిఫ్లిస్‌కు, గోర్కీ పేరుకు ఏదో అనిర్వాచ్య సంబంధముంది. గోర్కీ పేరు నిత్యమూ వినిపిస్తూ వుండేది. ఆయన జీవిత కథలు, ముచ్చట్లు, జరిపిన సంభాషణలు, ఇవన్నీ ప్రజలు ముచ్చటగా చెప్పుకుంటుంటే మా చెవిని పడేవి. గోర్కీ మొట్టమొదటి కథానికా వచ్చినవోటికి తీసుకొని వెళ్ళవచ్చు." అని వాళ్ళిద్దరి మధ్యకు వెళ్ళి నిలబడి నన్ను జేబుల్లో వేయండి. కనీసము అక్కడయినా తిండి, వుండడానికి గదిదొరుకుతాయి." పోలీసు విద్దరూ ఆశ్చర్యపోయారు వాళ్ళేదో లృణమో, పణమో ముడుతుందని ఆశించారు. కాని కథ అడ్డం తిర్గింది. "ఛీ! పద. నీ కర్మ" అంటూ అతనిని గ్రామ మధ్యంలో నుంచి శాశా వైపుకు నడిపించారు. పిల్లలు యీ బైదీ వెనకాల చప్పట్లు కొడుతూ, కేరింతాలతో అనుసరిస్తున్నారు. యీ గొడవకంతోడ్డు మీద నడిచేజనం, యిళ్ళల్లో నుంచి తొంగి చూస్తున్న పడుచులు బైదీవంక "ఏ నపరాధము చేశావ"న్నట్లుగా జూస్తున్నారు. వీళ్ళిద్దరి విచిత్రచూపులకు అతడు లోలోపల చిరునవ్వు నవ్వుకొన్నాడు. ప్రజల్లో గుసగుసలు బయలుదేరాయి. దొంగతనం చేసి వుంటాడని, విధవమాలెట్‌ను హత్య చేసినది యితనే అని, యితనికోసం పోలీసులు ఆరు సెలవులనుంచి వెతుకుతున్నారని,.. ఏమేమో ఎవరికితోచిన అభిప్రాయం వారు వెలిబుచ్చారు.

కొన్ని లుహాలలో రాండెల్ మేయరు ఎదుట హాజరు పెట్టబడ్డాడు.

"ఓహో!" అన్నాడు మేజస్ట్రేటు అయితే నీవు యిక్కడకు తేబడ్డావన్న మాట-నేను ముందే చెప్పాను-మంచిది-యితనిమీద అభియోగమేమిటి?"

"యితడు దేశదిమ్మరి. యిల్లు, వాకిలిలేదు. డబ్బు సంపాదించుకోడానికు ఆధారంలేదు. భిక్షాటన చట్టం క్రింద అరస్టు చేయబడ్డాడు. కాని యితనివద్ద మంచి సర్టిఫికెట్లు వున్నాయి"

"ఊ...ఏవి చూడనివ్వండి" అన్నీ అమూలంగా పరిశీలించి తిర్గి యిచ్చివేస్తూ "అతన్ని సోదాచెయ్యండి" పోలీసులు సోదాచేశారు. ఫలితం రెండు సగం కాలిన సిగరెట్టు పీకలు తప్ప ఏమీదొరకలేదు.

మేయరు ఆశ్చర్యంతో "యీరోజు వుదయం నడిరోడ్డు మీద ఏం చేస్తున్నావు?" అని రాండెలును ప్రశ్నించాడు.

"నేను పనికోసం ప్రయత్నిస్తున్నాను."

"పనికోసమా? రాచబాటమీదా?"

"అవును. నేను ఏఅడవులలో నైనా గాళ్ళాని వుంచే పని నాకోసం పరుగెత్తుకొస్తుందా?"

మేజస్ట్రేటు ఒకసారి ఒకకోరచూపుచూసి "నేను నిన్ను ప్రభువు అపరాధము క్రింద క్షమిస్తూ, విడుదలచేస్తున్నాను. కాని మళ్ళీ యిక్కడకు రావడానికి ప్రయత్నించకు."

"యిప్పటికే దేశం తిరగడంతో నా కాళ్ళు అలసి, అరిగిపోయాయి. నన్ను జైలులో వేయించండి ఆ ప్రయాసయినా తగ్గుతుంది" మేయరు కోపంతో "నిశ్శబ్దంగావుండు"అని పోలీసుల వంక తిరిగి "మీరు యితనిని గ్రామసరిహద్దుకు 200 గజాల దూరంలో వదలిరండి" అని ఆజ్ఞాపిస్తూ కుర్చీలోంచి లేచాడు.

రాండెల్ "పోనీ! ఏమైనా తినడానికి యిప్పించండి" అని ప్రాధేయపడ్డాడు. దానికి మేయరు ఉరుమై "నిలాంటి వారిని పోషించడానికే నా యీన్యాయస్థానాలు నిర్మించబడ్డాయి"

రాండెల్ నిశ్చలంగా "నన్ను మీరు ఆకలితో చంపదలిస్తే - నా చేత మీరు బలవంతంగా అపరాధముచేయించిన వారవుతారు. దానివల్ల భూమంగులకు తీరని శ్రమ" మేయరు పళ్ళుకొరుకుతూ "యీ వెధవని యిక్కడనుంచి బయటికి లాక్కు వెళ్ళండి" అని వెళ్ళిపోయాడు.

పోలీసులు చెరో రెక్కపుచ్చుకొని బయటకు యీడ్చుకొని పోయారు. మేజస్ట్రేటు ఉత్తరవు ప్రకారం వూరు చివర అతనిని వదులుతూ "యీసారి మళ్ళీ నిన్ను అరెస్టుచేసేశ్రమ మాకు కలిగించకు" అని పోలీసులు వెనుకకు నడిచారు. రాండెల్ మళ్ళీ ప్రయాణం సాగించాడు. కొంతదూరం నడిచినప్పటికి ఒకయిల్లు కనుపించింది. యింటిదగ్గరగా వెళ్ళాడు. యింట్లోనుంచి ఉడుకుతున్న మాంసం, పులుసులవాసన అతని లోనికి ఆకలిని లేవగొట్టింది. మానవత్వాన్నే మరచి పోయాడు. రుచిగా "బహుశా యింటిలోనివారు తప్పక తిండిపెడతారని" ఆరుస్తూ గబగబ యింటి తలుపులను బాదడం మొదలు పెట్టాడు. కాని తలుపులు తెరువబడలేదు. అనుమానంవచ్చి గొళ్ళెంవంక చూశాడు. స్పష్టంగా తాళం కన్పిస్తోంది. ప్రక్కవైపున వున్న కిటికీ దగ్గరకువెళ్ళి, రెక్కను తోశాడు. తలుపులు తెరచుకొన్నాయి. అది వంటగది కమ్మని వాసనలు యితనిని తోసుకుంటూ బయట గాలిలో చేతులు కలుపుతున్నాయి. నెమ్మదిగా కిటికీ గుండా లోపలికి ప్రవేశించాడు. యింట్లో వాళ్ళంతా చర్చికి వెళ్ళి వుంటారను కొన్నాడు.

రాండెల్ రొట్టె తినడం ప్రారంభించాడు. అదిపూర్తి అవకుండానే వుడుకుతూవున్న మాంసంఆకర్షించింది. మాంసం పులుసు కలిపి కడుపునిండా తిన్నాడు. టేబిలుమీదవున్న బ్రాందీ కడుపునిండా త్రాగాడు. అతనినరాలలో వేడి పుట్టింది. యింతలో మనుష్యులు వస్తున్నట్లు సవ్వడి వినిపించింది. ఖంగారుగా కొంత రొట్టెను జేబులోనికి క్రోసుకుని గ్రాండపీనా దేశంలో పుచ్చుకొని, కిటికీకుండా బయటపడి చేలుకడ్డంగా పరుగెత్తడం ప్రారంభించాడు. అతడు ఒకఅడవిని సమీపించాడు. ప్రాణాలు పరుగుతీశాయి. ఆకలేమరచిపోయాడు. ఒక చెట్టు క్రింద కూర్చుని రొట్టె, బ్రాందీ ఖాళీ చేశాడు. మళ్ళీ నడక ప్రారంభించాడు. కళ్ళు చీకట్లుకమ్ముతున్నాయి... కాళ్ళు తేలిపోతున్నాయి. సరాలు స్వాధీనం తప్పుతున్నాయి. పిచ్చగా పాడుకుంటూ పోతున్నాడు. హుషారుగా అతనికి తను నడుస్తున్న బాట చివరకు వచ్చినట్టుతోచింది. రాజబాటమీద ఒక పొడుగాటి పిల్ల, రెండు కడవల పాలను గ్రామానికి తీసుకొనివెళుతూ కనుపించింది. అతడు కళ్ళను విప్పి తీక్షణంగా చూశాడు. ఆమెకూడా అతనిని చూస్తూ "ఆ పాట పాడవల్సిన తీరు అదేనా?" అని నవ్వుతూ ప్రశ్నించింది. అతడు సమాధానం చెప్పకుండా ఒక్కసారి ఆమె దగ్గరకు దూకాడు. ఆమె ఆశ్చర్యంగా "ఎంత భయపెట్టావు?" అంది. కాని ఆమె మాటలేమీ అతనికి వినిపించలేదు. అతడు బాగా త్రాగి వున్నాడు.

ఆ అమ్మాయి అతని కండ్లలోనికి చూసింది. భయపడింది అతడు ఆమెను కౌగలించ